# హరితహారానికి కంపా నిధులివ్వండి

- పచ్చదనం పెంపునకు ప్రోత్సహిచ్చండి
- తెలంగాణలో 31శాతం పెరిగిన గ్రీనరీ
- కర్బన ఉద్గారాల తగ్గింపు లక్ష్యంగా అడుగులు
- గ్రీన్ ర్యాంకింగ్స్‌తో రాష్ట్రాల మధ్య పోటీ
- కేంద్రానికి రాష్ట్ర మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి
- జాతీయ అటవీ వర్క్‌షాప్ ప్రారంభం






**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** రాష్ట్రంలో పచ్చదనం పెంపు కోసం సీఎం కేసీఆర్ ఎన్నో వినూత్న కార్యక్రమాలను చేపట్టారని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీ రామారావు తెలిపారు. కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చర్యలతో పచ్చదనం 24శాతం నుంచి 31శాతానికి పెరిగిందన్నారు. నగరాల్లో భవనాలు కూలగొట్టి చెట్లు నాటే పరిస్థితులు భవిష్యత్‌లో రాకుండా చూడాలని సీఎం కేసీఆర్ భాధ్యతలు చేపట్టిన మొదట్లో తమకు చెప్పారన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో అటవీశాఖ జాతీయ వర్క్ షాప్‌ను అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. ఆధునిక, సాంకేతిక పద్దతుల్లో అటవీశాఖ నిర్వాహణ, కంపా నిధుల సద్వినియోగం, అటవీ పునరుద్ధరణ పనులపై ఈ వర్క్ షాప్‌లో చర్చించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ డైరెక్టర్ జనరల్ చంద్ర ప్రకాష్ గోయల్, జాతీయ కంపా సీఈవో సుభాష్ చంద్ర, తెలంగాణ అటవీశాఖ పీసీసీఎఫ్ ఆర్. శోభ, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పీసీసీఎఫ్ (కంపా సీఈవో) లోకేష్ జైస్వాల్, పీసీసీఎఫ్ (సోషల్ ఫారెస్ట్రీ) ఆర్. ఎం. డోబ్రియల్, 23 రాష్ట్రా లకు చెందిన పీసీసీఎఫ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. సరళతర వాణిజ్య విధా నం తరహాలో గ్రీన్ ర్యాంకింగ్స్ తీసుకొచ్చి రాష్ట్రాల మధ్య పోటీ పెం చాలన్నారు. నెట్‌జీరో కార్బన్ లక్ష్య సాధన దిశగా రాష్ట్రాలను ప్రోత్స హించేలా ర్యాంకింగ్ విధానాన్ని తీసుకురావాలని ఆయన సూచిం చారు. పరిశ్రమలు, పట్టాణాభివృద్ధితో పాటు పచ్చదనం పెంచడం అనేది అత్యంత ప్రాధాన్యమైన అంశమని ఆయన చెప్పారు. పట్ట ణాల్లో వివిధ అభివృద్ధి పనులకు అనుమతుల విషయంలో అటవీశాఖ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని సానుకూలంగా స్పం దించాలన్నారు. తెలంగాణ, హైదరాబాద్ ఈవోడీబీ ర్యాంకులతో పాటు పచ్చదనం పెంపులోనూ అగ్రగామిగా ఉందన్నారు. హైదరా బాద్‌లో ఉన్న మౌళికసదుపాయాలు దేశంలో ఏ ఇతర నగరం లోనైనా ఉన్నాయా? అని ఆయన ప్రశ్నించారు. ఉపాధిహామీ పథకం నిధులను పచ్చదనం పెంపు కోసం సద్వినియోగం చేసుకుంటున్నా మని చెప్పారు. పచ్చదనం పెంపు కోసం బాగా పనిచేసే రాష్ట్రాలకు కంపా నిధులను అధికంగా ఇచ్చి ప్రోత్సహించాలన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాల తరహాలో అటవీ శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీడ్‌బాల్స్ వేసేందుకు డ్రోన్లను కూడా వినియోగించామని చెప్పారు.

# ఎంపీ సంతోష్‌కు ఛాంపియన్స్ ఆఫ్‌ది ఛేంజ్ అవార్డు

**మాజీ సీజేఐ జస్టిస్ బాలకృష్ణన్ చేతుల మీదుగా అందుకున్న గ్రీన్‌ఇండియా చాలెంజ్ కోఫౌండర్ రాఘవ**



**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** ప్రతిష్టాత్మకమైన ఛాంపియన్స్ ఆఫ్ ది ఛేంజ్ తెలంగాణ అవార్డు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్ కుమార్‌కు దక్కింది. శుక్రవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్ ఇంటరాక్టివ్ ఫోరం ఆన్ ఇండియన్ ఎకానమీ (ఐఎఫ్ఈ) అవార్డు ప్రధానోత్సవ వేడుకను నిర్వహించింది. అయితే అధికారిక కార్యక్రమాల వలన అవార్డు అందుకునేందుకు సంతోష్ కుమార్ అందుబాటులో లేరు. దీంతో ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధా న న్యాయమూర్తి జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ చేతుల మీదుగా ఎంపీ సంతోష్ కుమార్ తరపున గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఫౌండర్ రాఘవ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ సంతోష్ కుమార్ తన సందేశాన్ని పంపించారు.. ఛాంపియన్స్ ఆఫ్ ది ఛేంజ్ తెలంగాణ అవార్డు వరించడం అంటే పచ్చని ప్రకృతి కోసం, భవిష్యత్ తరాల బాగు కోసం ప్రా రంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ఎన్‌హెచ్ఆర్సీ మాజీ ఛైర్మన్ జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ ఆధ్వర్యంలోని జ్యూరీ ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అవార్డును తనకు అందించాలని నిర్ణయం తీసుకున్న ఐఎఫ్ఐఈ ఛైర్మన్ నందన్ జాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు మరింత ఉత్సా హాన్ని, ప్రోత్సాహాన్ని అందించినట్లు గా భావిస్తున్నట్లు సం తోష్ తెలిపారు. గాంధీజీ విలువల్ని ప్రజలకు చేరువ చేస్తూ సంఘం సేవలు, సామాజిక అభివృద్ధికి పాటుపడే వ్యక్తులను ప్రోత్స హించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన ఈ ఛాంపి యన్స్ ఆఫ్ ది ఛేంజ్ అవార్డు సమజం పట్ల గౌరవం, బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరికి స్ఫూర్తిస్తుందని ఆయన తెలి పారు. గ్లోబల్ వార్మింగ్‌ను అరికట్టాలని , గ్రీన్ హౌస్ వా యు వులను తగ్గిం చాలని, పచ్చని తెలంగాణ పరిఢవిల్లాలని ప్రా రంభించినగ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమం ఇప్పటికే కోట్లాది ప్రజల్ని చేరిందన్నారు. ప్రజలతో కోట్లాది మొక్కలను నాటిం చా మన్నారు. సంస్థల్ని, వ్యక్తుల్ని కలుపుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ముందుకు తీసుకుపోతామని ఎంపీ సంతోష్ తెలిపారు.



## పంట సాగులో నాణ్యమైన విత్తనాలే కీలకం

- వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**హైదరాబాద్,ఆంధ్రప్రభ:** విత్తన ధ్రువీకరణ, పరీక్షల ల్యాబ్ వినియోగం నానాటికి మరింత పెరుగుతున్న నేపథ్యంలో విత్తన రంగ పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు. రాజేంద్ర నగర్‌లో నిర్మించిన అంతర్జాతీయ విత్తన పరీక్ష కేంద్రాన్ని శుక్రవారంనాడు ప్రారంభించారు. పంట సాగులో నాణ్యమైన విత్తనాలే అత్యంత కీలకమని, వ్యవసాయ అభివృద్ధికి, అధిక దిగుబడులకు విత్తనమే ప్రామాణికమన్నారు. తెలంగాణ ప్రపంచ విత్తన భాండాగారమని ఎఫ్ఏవో వెల్లడించిందన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలతో వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని, అందులో భాగంగా నాణ్యమైన విత్త నాల తయారీతో పాటు పరీక్షలు జరిపి ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రం విత్తన భాండాగారంగా ఎదిగిందని ఇపుడు విత్తన రంగంలో ప్రపంచస్థాయిలో కీర్తిని గడిస్తున్నామని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో రెండో స్థానానికి ఎదిగామని, ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ ముందుంది అన్నారు.

# ముగిసిన బయో ఆసియా

- రెండు రోజులపాటు వర్చువల్ పద్ధతిలో జరిగిన సదస్సు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిల్‌గేట్స్, కేటీఆర్ చర్చ

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో వర్చువల్ పద్ధతిలో రెండు రోజుల పాటు జరిగిన బయోఆసియా సదస్సు ముగిసింది. ఈ సదస్సులో 'రెండు సంవత్సరాల కోవిడ్, సవాళ్లు, మహమ్మారి అందించిన దాగి ఉన్న అవకాశాలు , నేర్చుకోవాల్సిన పాఠాలు' అనే అంశాలపై పూర్తి అవగాహనను కల్పించే రీతిలో సదస్సులు జరిగాయి. ఈ సదస్సులో దాదాపు 37,500 మందికిపైగా పాల్గొన్నారు. బయో ఆసియా సదస్సు రెండవ రోజు కీలకోపన్యాసాన్ని జాన్సన్ అండ్ జాన్సన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ శ్రీ అలె క్స్ గోర్స్కీ అందించారు. అంతర్జాతీయ ఇంటిగ్రేషన్ మరియు ప్రాంతీయ ఆరోగ్యం నడుమ అతి జాగ్రత్తగా సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ''వైద్య ఆవిష్కరణలు లేదా సరఫరా చైన్ పరంగా మనం వేగవంతంగా దీనిని పొందడం మరియు పంపిణీ చేయడం చేయాల్సి ఉం దన్నారు. అంతర్జాతీయంగా అనిశ్చితి పరిస్థితుల నేపథ్యంలో , మనకు సరఫరా చేసేందుకు తగిన సామర్థ్యం లేకపోయినా లేదంటే భాగస్వాములతో అనుసం ధానించబడే వీలు కాకపోయినా, మొత్తం వ్యవస్థనే ప్రమాదంలో నెట్టేస్తుంది'' అని అన్నారు. సదస్సులో తొలిరోజు మైక్రోసాఫ్ట్ అధినతే బిల్‌గేట్స్, మంత్రి కేటీఆర్ మధ్య జరిగిన చర్చ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

### బిల్‌గేట్స్‌కు థ్యాంక్స్... ట్విట్టర్‌లో కేటీఆర్

బయో ఏషియా సదస్సులో ''బిల్ గేట్స్‌తో జరిగిన సంభాషణను ఎంతో ఎంజాయ్ చేశా. హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్‌కు ఉన్న అద్భుత అవకాశాలను బిల్ గేట్స్‌కు పరిచయం చేశా'' అని మంత్రి కేటీఆర్ ట్విట్టర్‌లో ట్వీట్ చేశారు. ఈ అవకాశం తనకు కల్పించిన బిల్‌గేట్స్‌కు ట్విట్టర్ వేదికగా థ్యాంక్స్ చెప్పారు.

# ప్రభంజన పవనం!

(మొదటిపేజీ తరువాయి)

అడ్డంకులు, నియంత్రణల మధ్య విడుదలైన భీమ్లానాయక్‌ను ప్రేక్షకులు అనూహ్యంగా ఆద రిస్తున్నారు. ఇదే రోజున ఈ చిత్రం తెలంగాణాతో పాటు పలు దేశాల్లో కూడా విడుదలైంది. అమెరికా, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి దేశాల్లో ప్రీమియర్ల ద్వారానే మిలియన్ల డాలర్ల వసూళ్ళను రాబట్టింది. తెలంగాణ ప్రభుత్వం ఈచిత్రం పట్ల సానుకూల దృక్పథంతో వ్యవహరించింది. అదనపు ప్రదర్శనలకు అనుమ తులిచ్చింది. టికెట్ల ధర పెంపును సమర్థించింది. దీంతో తెలంగాణలోని దాదాపు ప్రతి థియేటర్‌లో ఐదుకు పైగా ప్రదర్శనలు జరిగాయి. ఇక మల్టీప్లెక్స్‌ల్లో అయితే నిరంతర ప్రదర్శనలు సాగాయి. ఈ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రదర్శనలు ఉండవని అభిమానులు ఆందోళన చెందారు. కానీ థియేటర్లన్నీ ఈ చిత్ర ప్రదర్శనకు పోటీలు పడ్డాయి. దీంతో ఒక్కో థియేటర్‌లో ప్రదర్శనల సంఖ్య నాలుగుకే పరిమితమైనా, థియేటర్ల సంఖ్య అధికం కావడంతో తొలిరోజే లక్షలాదిమంది అభిమానులు ఈ చిత్రాన్ని వీక్షించేందుకు వెసులుబాటు కలిగింది.

విదేశాల్లో ప్రదర్శనలు మొదలుకాగానే ఈ చిత్రానికి సూపర్‌హిట్ టాక్ విస్తరించింది. షోలు పూర్తయ్యే కొద్దీ చిత్ర సామర్థ్యం వెల్లడైంది. ఇది ఇండస్ట్రీ హిట్‌గా గుర్తింపు పొందింది. ఇంతటి ప్రజాదరణ గతంలో ఏ చిత్రం చవిచూడలేదు. ఇన్ని నియంత్రణల మధ్య ఏ హీరో అభిమానులూ ఇలా చిత్రం చూసేందుకు పోటెత్తలేదు. సాధారణంగా పెద్దహీరోల చిత్రాలకు తొలి రోజు అభిమానులు, యువకులే వస్తారు. అందుకు భిన్నంగా మహిళలు, వృద్ధులు సైతం భీమ్లానాయక్ చూసేందుకు తరలొచ్చారు. థియేటర్ల వద్ద పరిస్థితిని అదుపు చేసేందుకు తగినంతమంది పోలీసుల్ని ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. అయినా జనసైనికులు, పవన్ అభిమానులు సొంతంగా ఈ బాధ్యతను చేపట్టారు. వారే క్రమశిక్షణగా మహిళలు, వృద్ధులను థియేటర్లోకి తీసుకెళ్ళి సీట్లు చూపించి మరీ కూర్చోబెట్టారు. ప్రదర్శన పొడవునా వారికి భద్రతగా నిలబడ్డారు. ఎలాంటి తొక్కిసలాటకు తావులేకుండా జనసైన్యం బాధ్యత నిర్వహించింది. ఇది పవన్ అభమానుల క్రమశిక్షణకు అద్దంపట్టింది. ఈ చిత్ర విజయం కేవలం సినిమాపరంగానే కాదు.. రాజకీయంగానూ పవన్‌కు కలిసొచ్చే ఓ ప్రధానాంశంగా మారింది. పవన్‌కు క్షేత్ర స్థాయిలో అన్ని వర్గాల్లో ఉన్న ఆకర్షణ శక్తికి సజీవ సాక్ష్యంగా ఇది నిల్చింది.

ఏపీలో అతితక్కువ టికెట్ ధరల కారణంగా ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు నష్టపోకూడదన్న ఉద్దేశ్యంతో ప్రదర్శనలు జరుగుతున్న థియేటర్ల వద్ద అభి మానులు హుండీల్ని ఏర్పాటు చేశారు. సహజంగా కొత్త చిత్రం విడుదలైన సందర్భంలో తొలివారం లేదా రెండు వారాల పాటు టికెట్ ధరల్ని పెంచుకునే వెసులు బాటును గతకొన్నేళ్ళుగా ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. అలాగే అదనపు షోల నిర్వాహణకు కూడా అనుమ తు లిస్తున్నాయి. ఇలా సమకూరే ఆదాయం మొత్తాన్ని ముందుగా లెక్కేసుకునే కొనుగోలుదార్లు చిత్రంపై పెట్టుబడులు పెడతారు. భీమ్లానాయక్‌ను కూడా అలాగే భారీ వ్యయప్రయాశలకోర్చి గొప్ప నిర్మాణ విలువలకను గుణంగా తీర్చిదిద్దారు. ఏపీలో టికెట్ల ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతులు నిరాకరించడంతో వచ్చే కలెక్షన్లు డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శనదార్లకు నష్టం కలిగించే ప్రమాదాన్ని ముందే గుర్తించిన అభిమానులు ఈ హుండీల ద్వారా సమకూరే ఆదాయాన్ని వారికివ్వాలని ప్రతిపాదించారు. అయితే అలాంటి పరిస్థితి ఎక్కడా కనిపించలేదు. ప్రతిచోటా తొలిరోజు జరిగిన నాలుగు ప్రదర్శనలు నూరుశాతం ప్రేక్షకులతో నిండిపోయాయి. ప్రతి థియేటర్ వద్ద కనీసం రెండు మూడు షోలకు సరిపడే జనం టికెట్లు లేక విలవిల్లాడుతూ బయట కనిపించారు. ఈ చిత్రం పవన్ బాక్సాఫీస్ స్టామినాను మరోసారి రుజువు చేసింది. అంతకుమించి రాజకీయంగా పవన్ శక్తి సామర్థ్యాలు పెరిగేందుకు దోహదపడింది. మరో రెండేళ్ళలో సాధారణ ఎన్నికలు జరగనున్నాయి. ఈ దశలో భీమ్లానాయక్ చిత్ర విడుదల వివాదంలో వవన్ పైచేయి సాధించారు. ఇది ఖచ్చితంగా జనసేన బలాన్ని పెంచే అంశంగా పరిశీలకులు పరిగణిస్తున్నారు. వాస్తవానికి పవన్ చిత్రసీమలోకొచ్చి పాతికేళ్ళు పూర్తయినా కేవలం ఎంచుకున్న కథల్లో మాత్రమే ఆయన నటిసున్నారు. ఇటీవల కాలంలో గబ్బర్‌సింగ్ తర్వాత ఆ స్థాయిలో అభిమానుల్ని అలరించగలిగిన చిత్రంగా భీమ్లానాయక్ నిల్చింది. వసూళ్ళ పరంగా ఇది తెలుగు చలన చిత్ర పరిశ్రమలో సరికొత్త రికార్డుల్ని రాసే దిశగా దూసుకుపోతోంది.

## ఉద్యోగ నియామకాల్లో...
# నూతన రోస్టర్ పాయింట్లు

- 10శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు
- 33 జిల్లాలతో మారిన కేటగిరీలు
- కొత్త రోస్టర్ పాయింట్లతోనే నియామక సంస్థలకు నివేదికలు
- 1.5 లక్షల ఖాళీలపై స్పష్టత
- 60వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** కొత్తగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో నూతన రోస్టర్ పాయింట్లు అవలంబించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు కొత్తగా రోస్టర్ పాయింట్లకు రిజర్వేషన్లు చేస్తోంది. ప్రభుత్వ శాఖలు, విభాగాల వారీగా ఉద్యోగ ఖాళీలను గుర్తించే సమయంలో కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లవారీగా పోస్టులకు మొదటి పాయింట్ నుంచి దీనినే అమలు చేయనున్నారు. రాష్ట్రపతి నూతన ఉత్తర్వుల మేరకు జిల్లా, జోనల్, మల్టీ జోనల్ ఉద్యోగుల కేటాయింపు త్వరలోనే పూర్తి అయిన నేపథ్యంలో ఆయా విభాగాల వారీగా ఖాళీలను గుర్తించారు.

**ఇప్పుడు ఇలా...**

రాష్ట్రంలో ఉద్యోగ భర్తీకి రోస్టర్ పాయింట్లు కీలకంగా మారనున్నాయి. రోస్టర్ పట్టిక ప్రకారంగానే 1 నుంచి 100 వరకు పాయింట్లను రిజర్వేషన్ల వారీగా గుర్తిస్తారు. ఇందులో భాగంగా గుర్తించిన ఖాళీలను జనరల్, మహిళ, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీ, ఈ డబ్ల్యూఎస్ వారీగా రిజర్వు చేసి ఉద్యోగ ప్రకటనలను వెల్లడించి భర్తీ చేయడం ఇప్పటివరకు ఆనవాయితీగా వస్తోంది. ఉద్యోగ భర్తీ ప్రకటన నాటికి గుర్తించిన మొత్తం ఖాళీలకు గతంలో ముగిసిన పాయింట్ నుంచి వరుస క్రమంలో తీసుకుంటూ పోస్టులను రిజర్వ్ చేస్తూ వస్తున్నారు.

**ఇకపై ఇలా...**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఉమ్మడి రాష్ట్ర రోస్టర్‌ను ముగించి, కొత్తగా గుర్తించిన ఖాళీల భర్తీకి కొత్త రోస్టర్‌ను అమలులోకి తెచ్చారు. తొలి పాయింట్ నుంచి మళ్లీ లెక్కించారు. రాష్ట్రంలో ఉమ్మడి 10 జిల్లాలు ఇప్పుడు 33 జిల్లాలుగా రూపాంతరం చెందాయి. 7 జోన్లు, 2 మల్టీ జోన్లు అమలులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో అనేక పోస్టుల కేటగిరీ స్థాయిల్లో మార్పులు వచ్చాయి. నూతన ఉత్తర్వుల ప్రకారం పలు విభాగాల్లోని జిల్లా స్థాయి పోస్టులు జోనల్‌కు, పలు జోనల్ పోస్టులు మల్టీ జోన్ పోస్టులుగా మారిపోయాయి. రాష్ట్రస్థాయి పోస్టులు మల్టీ జోనల్ కిందకు చేరాయి. ఈ నేపథ్యంలో కేటగిరీల్లో మార్పులు, జిల్లాలు పెరగడం, కొత్తజోన్లు, మల్టీ జోన్లు వంటి అనేక మార్పులు సంతరించుకున్నాయి. దీంతో రోస్టర్ పాయింట్ల లెక్కింపులో మార్పులు తేవాల్సి వస్తోంది. కొత్తగా గుర్తించే ఖాళీల భర్తీలో నూతన రోస్టర్ పాయింట్లను గుర్తించి అమలు చేయాలని భావిస్తున్నారు.

**1.50లక్షల ఖాళీలు...**

తాజాగా రాష్ట్రంలో ఖాళీల సంఖ్య 1.50లక్షలకు చేరువలో ఉన్నట్లు తేలింది. రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు కేటాయింపులు, సర్దుబాట్లు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్ల పరిధిలో ఖాళీల సంఖ్యపై స్పష్టత వచ్చింది. త్వరలో ఈ ఖాళీలపై మంత్రివర్గం సమావేశమై ఆమోదించనుంది. ఆ తర్వాత ప్రభుత్వం స్పష్టత తీసుకురానుంది. వెనువెంటనే ప్రభుత్వం ఎన్ని పోస్టులను భర్తీ చేయాలో నిర్ణయించి ఆర్థిక శాఖ భర్తీకి అనుమతివ్వనుంది. దాదాపుగా 60వేల ఖాళీ లను దశల వారీగా భర్తీ చేయాలని ప్రభుత్వం యోచి స్తోంది. ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఉద్యోగ నియా మకాల్లో 10శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు.

# సిరిసిల్లకు టెక్స్‌పోర్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఇక్కడి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని అక్కడే ఈ ఫ్యాక్టరీ పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని టెక్స్‌పోర్ట్ కంపెనీ ఎండి గోయెంకా తెలిపారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా తమ కంపెనీ ఏర్పాటు ఉంటుందన్నారు.

**63ఎకరాల్లో అపెరల్ పార్కు**

సిరిసిల్లలోని పెద్దూరు గ్రామ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం అపెరల్ పార్కును ఏర్పాటు చేస్తున్నది. ఈ పార్కులో పరిశ్రమకు సంబంధించిన పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. మొత్తం 63 ఎకరాల సువిశాల పార్కును సుమారు రూ.175 కోట్లతో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి చేస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాటు చేస్తున్న ఈ పార్కు ద్వారా వేలాది మందికి ఉపాధి లభించే అవకాశాలున్నాయి. వస్త్రాల ఉత్పత్తితోపాటు ఎగుమతులకు అనుగుణంగా బిల్ట్ టు సూట్ పద్ధతిన దేశంలోనే తొలిసారిగా ఈ పార్కును ప్రభుత్వం అభివృద్ధి చేయనుంది. బెంగళూరుకు చెందిన టెక్స్‌పోర్ట్ కంపెనీ 1978 నుంచి అపెరల్‌రంగంలో కార్యకలాపాలను నిర్వహిస్తోంది. విదేశీ ఎగుమతులే ప్రధానంగా రెడీమేడ్ దుస్తుల వ్యాపారంలో దీర్ఘకాలంగా పనిచేస్తోంది. సంవత్సరానికి 17 మిలియన్లకు పైగా వస్త్రాలను కంపెనీ ఉత్పత్తి చేస్తున్నది. ఇప్పటికే కంపెనీకి దేశవ్యాప్తంగా 19 ప్రాంతాలలో రెడీమేడ్ వస్త్ర తయారీ పరిశ్రమలున్నాయి. కంపెనీ సుమారు రూ.620 కోట్ల వార్షిక ఆదాయంతో దేశవ్యాప్తంగా 15 వేల మందికి పైగా కార్మికులకు ఉపాధి కల్పిస్తోంది.




**RAIN INDUSTRIES LIMITED**
**CIN: L26942TG1974PLC001693**
Regd. Office : "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073, Telangana State, India.
Ph.No.: 040-40401234; Fax: 040-40401214; Email: secretarial@rain-industries.com; www.rain-industries.com

**డిసెంబరు 31, 2021తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరం కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల (సారాంశం) యొక్క నివేదిక**

(రూపాయలు మిలియన్‌లలో ప్రతి వాటా డేటా మినహా)

| వివరములు | కన్సాలిడేటెడ్ | | | | |
|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన ప్రస్తుత సం. | ముగిసిన గత సంవత్సరం |
| | డిసెంబరు 31, 2021 | సెప్టెంబరు 30, 2021 | డిసెంబరు 31, 2020 | డిసెంబరు 31, 2021 | డిసెంబర్ 31, 2020 |
| | ఆడిట్ చేసినవి దిగువ నోట్ 3 చూడగలరు | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి దిగువ నోట్ 3 చూడగలరు | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేసినవి |
| నిర్వహణల నుండి రాబడి | 40,260.54 | 38,490.05 | 26,402.31 | 145,267.82 | 104,646.93 |
| కాలం/ సంవత్సరం కొరకు నికర లాభం /(నష్టం) (కంపెనీ యొక్క స్వంతదారులకు అన్వయించబడుతుంది) | (969.59) | 2,355.64 | 3,069.48 | 5,801.58 | 5,581.67 |
| మొత్తం సమగ్ర ఆదాయం/(నష్టం) కాలానికి /సంవత్సరానికి (నికర లాభం /(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం/(నష్టం), పన్నుయొక్క నికరం కలిగియున్నది.) (కంపెనీ యొక్క స్వంతదారులకు అన్వయించబడుతుంది) | (549.23) | 1,712.34 | 3,174.79 | 6,093.52 | 6,616.40 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఐఎన్ఆర్ 2/- ప్రతి వాటాకు) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| రిజర్వులు (ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | | 60,419.44 | 54,662.27 |
| ప్రతి వాటా ఆర్జనలు /(నష్టం) - బేసిక్ మరియు డైల్యూటెడ్ (ఐఎన్ఆర్ 2/- చొప్పున) | (2.88) | 7.00 | 9.13 | 17.25 | 16.60 |

(రూపాయలు మిలియన్‌లలో ప్రతి వాటా డేటా మినహా)

| వివరములు | స్టాండ్ అలోన్ | | | | |
|---|---|---|---|---|---|
| | ముగిసిన త్రైమాసికం | | | ముగిసిన ప్రస్తుత సం. | ముగిసిన గత సంవత్సరం |
| | డిసెంబరు 31, 2021 | సెప్టెంబరు 30, 2021 | డిసెంబరు 31, 2020 | డిసెంబరు 31, 2021 | డిసెంబర్ 31, 2020 |
| | ఆడిట్ చేసినవి దిగువ నోట్ 3 చూడగలరు | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి దిగువ నోట్ 3 చూడగలరు | ఆడిట్ చేసినవి | ఆడిట్ చేసినవి |
| నిర్వహణల నుండి రాబడి | 233.12 | 86.50 | 146.67 | 535.47 | 476.25 |
| కాలం/ సంవత్సరం కొరకు నికర లాభం | 322.76 | 1.59 | 290.88 | 311.64 | 273.02 |
| మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి/సంవత్సరానికి (నికర లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం, పన్నుయొక్క నికరం కలిగియున్నది.) | 324.56 | 1.59 | 292.56 | 313.44 | 274.70 |
| చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ ఐఎన్ఆర్ 2/- ప్రతి వాటాకు) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| రిజర్వులు (ఆస్తి అప్పుల పట్టికలో చూపిన విధంగా రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | | | | 8,419.49 | 8,442.40 |
| ప్రతి వాటా ఆర్జనలు - బేసిక్ మరియు డైల్యూటెడ్ (ఐఎన్ఆర్ 2/- చొప్పున) | 0.96 | 0.00 | 0.86 | 0.93 | 0.81 |

సూచనలు:
1) SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్‌లు మరియు డిస్‌క్లోజర్ ఆవశ్యకతలు) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా యొక్క సారాంశం పైన ఇవ్వబడినది. కంపెనీ యొక్క స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క వివరాలు కంపెనీ వెబ్‌సైట్ www.rain-industries.com పై BSE లిమిటెడ్ వెబ్‌సైట్ www.bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్ www.nseindia.com పై లభిస్తాయి.
2) స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు ఫిబ్రవరి 24, 2022న ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు ఫిబ్రవరి 25, 2022న జరిగిన వారి సమావేశం వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
3) డిసెంబరు 31 తో ముగిసిన త్రైమాసికం కొరకు సంఖ్యలు, డిసెంబరు 31తో ముగిసిన పూర్తి ఆర్థిక సంవత్సరం మరియు సెప్టెంబరు 30తో ముగిసిన 9 నెలల కొరకు ఆడిట్ చేయని సంఖ్యలకు సంబంధించి ఆడిట్ చేసిన సంఖ్యల మధ్య బ్యాలెన్సింగ్ సంఖ్యలుగా ఉన్నవి.

For and on behalf of the Board of Directors
Rain Industries Limited

N. Radha Krishna Reddy
Managing Director
DIN: 00021052

Place : Hyderabad
Date : February 25, 2022


## అనుమతిలేని లే అవుట్లపై హైకోర్టు ఉత్తర్వులు
# షరతులతో రిజిస్ట్రేషన్లు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** అనధికార లేఅవుట్లలో ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అనధికార లేఅవుట్ల ప్లాట్లను షరతులతో రిజిస్ట్రేషన్ చేయాలని పేర్కొంది. అనుమతిలేని లేఅవుట్లలో స్థలాల రిజిస్ట్రేషన్లను నిలిపివేస్తూ 2020లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ హైకోర్టులో ఐదు వేలకు పైగా పిటిషన్లు దాఖలయ్యాయి. వేల సంఖ్యలో పిటిషన్లు వస్తున్నందున కీలక ఉత్తర్వులను జారీ చేసిన హైకోర్టు షరతులతో కూడిన రిజిస్ట్రేషన్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌లను ఆదేశించింది. హైకోర్టు ఆదేశం సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి ఉంటుందని డాక్యుమెంట్‌లో పొందుపరచాలని పేర్కొంది. ఇదే విషయాన్ని వెబ్‌సైట్‌లోనూ పేర్కొనాలని సూచించింది. ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, 30 అడుగుల రోడ్డు లేని ప్లాట్ల కొనుగోళ్ళపై హెచ్చరించాలని కూడా పేర్కొంది. చట్ట ఉల్లంఘనలపై కొనుగోలు దార్లపై బాధ్యత అని కూడా డాక్యుమెంట్‌లో స్పష్టంగా పేర్కొనాలని హైకోర్టు ఆదేశించింది. 2020 ఆగస్టు 26నాటి సర్క్యులర్ జీ2/ 257/ 2019ను పూర్తిగా పరిగణలోకి తీసుకోకుండా రిజిస్ట్రేషన్లు చేయాలని రాష్ట్రంలోని అందరు సబ్ రిజిస్ట్రార్లను ఆదేశిస్తూ తీర్పునిచ్చిన హైకోర్టు ధర్మాసనం మరోసారి తీర్పును సవరిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రిట్ పిటిషన్ 1272లోని ఆర్డర్‌ను మోడిఫై చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 18న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది.

### తొర్రూర్ లే అవుట్‌కు భారీ డిమాండ్

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** ఒకే చోట వెయ్యి ప్లాట్లతో రూపుదిద్దుకుంటున్న రంగారెడ్డి జిల్లా తొర్రూర్ లే అవుట్‌కు డిమాండ్ పెరుగుతోంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ(హెచ్ఎండీఏ) ఆధ్వర్యంలో 117 ఎకరాల విస్తీర్ణంలో అన్ని రకాల మౌళిక సదుపాయాలతో తొర్రూర్‌లే అవుట్ ఏర్పాటు అవుతున్నది. రాష్ట్రప్రభుత్వం ఇక్కడి 117 ఎకరాల ఇక్కడి భూములను మల్టిపుల్ యూజ్ జోన్‌లోకి మారుస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి మూడవ వారంలో ఈ లేఅవుట్‌లోని ప్లాట్లకు ఈ వేలం నిర్వహించనున్నారు. ఈ ప్లాట్ల కొనుగోలుకుగాను శుక్రవారం నిర్వహించిన ప్రీబిడ్ మీటింగ్‌కు 300 మంది ఔత్సాహికులు హాజరై హెచ్ఎండీఏ ఇంజనీర్లతో వారి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

# ఉప్పుడు బియ్యం వద్దు రా రైస్ తీసుకుంటాం

- ఎఫ్‌సీఐ స్పష్టీకరణ
- ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్రాలతో సమీక్ష
- యాసంగి కొనుగోళ్లపై రాని స్పష్టత
- మరోసారి భేటీ కావాలని నిర్ణయం

**హైదరాబాద్, ఆంధ్రప్రభ:** యాసంగిలో బాయిల్డ్ రైస్‌ను తీసుకునే ప్రసక్తే లేదని, ఎట్టి పరిస్థితుల్లో రా రైస్‌ను మాత్రమే కొనుగోలు చేస్తామని ఎఫ్‌సీఐ తేల్చి చెప్పింది. శుక్రవారం నాడు భారత ఆహార సంస్థ పలు రాష్ట్రాల సివిల్ సప్లయ్ కమిషనర్లతో ధాన్యం కొనుగోలు అంశంపై సమీక్ష నిర్వహించింది. యాసంగిలో తెలంగాణ నుంచి బాయిల్డ్ రైస్‌ను కొనబోమని స్పష్టం చేసినట్టు తెలిసింది. ఎఫ్‌సీఐ ఆదేశాల మేరకు స్పందించిన అధికారులు యాసంగిలో రా రైస్ రావని, కేవలం బాయిల్డ్ రైస్ (ఉప్పుడు బియ్యం) మాత్రమే ఉత్పత్తి అవుతాయని తెలిపారు. దీంతో యాసంగి ధాన్యం కొనుగోలుపై ఎలాంటి స్పష్టత రాలేదు. కొనుగోలు అంశం కొలిక్కి రాకపోవడంతో ఇదే అంశమై మరోసారి సమావేశం కావాలని అధికారులు నిర్ణయించారు.

కొనుగోలుపై స్పష్టత రాకపోయినప్పటికీ యాసంగిలో ఉత్పత్తయ్యే బాయిల్డ్‌రైస్‌ను పోర్టిఫైడ్ చేస్తే కొంత మేర తీసుకుంటామని ఎఫ్‌సీఐ తెలుపగా, ఇందులోనూ కేవలం 2 నుంచి 3 లక్షల టన్నులకు మాత్రమే అవకాశం ఉండనుందని అధికారుల ద్వారా తెలుస్తోంది. ఇంత తక్కువ ధాన్యాన్ని తీసుకుంటే ఉత్పత్తయిన మిగిలిన ధాన్యం పరిస్థితి ఏంటన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తు తం రాష్ట్రంలో సుమారు 35లక్షల ఎకరాల్లో వరి సాగవ్వగా దీని ద్వారా సుమారు 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం రానుంది. ధాన్యం కొనుగోలుపై ఈసారి కేంద్రం వైఖరి ఎలా ఉండబోతుందనేది తదుపరి సమావేశంలో తెలియనుంది.

# STOVEC INDUSTRIES LIMITED

**Regd. Office: N.I.D.C., Near Lambha Village, Post: Narol, Ahmedabad - 382405, Gujarat, India.**
**Website: www.stovec.com, e-mail: secretarial@stovec.com, CIN: L45200GJ1973PLC050790**
**Tel: +91(0)79 - 6157 2300, Fax: +91(0)79 - 2571 0406**

**Statement of Audited Financial Results for the Quarter and Year Ended December 31, 2021**

**(Rs. in Million)**

| Particulars | Quarter Ended | | | Year Ended | |
|---|---|---|---|---|---|
| | 31/12/2021 | 30/09/2021 | 31/12/2020 | 31/12/2021 | 31/12/2020 |
| | Audited | Unaudited | Audited | Audited | Audited |
| Total income from operations (net) | 572.34 | 609.19 | 499.56 | 2,333.61 | 1,510.23 |
| Net Profit for the periods / year (before tax, Exceptional and/or Extraordinary items) | 65.23 | 80.36 | 60.05 | 374.56 | 171.62 |
| Net Profit for the periods / year before tax (after Exceptional and/or Extraordinary items) | 81.13 | 80.36 | 60.05 | 390.46 | 171.62 |
| Net Profit for the periods / year after tax (after Exceptional and/or Extraordinary items) | 59.19 | 61.88 | 46.41 | 296.41 | 134.63 |
| Total Comprehensive Income for the periods / year [Comprising Profit (after tax) and Other Comprehensive Income (after tax)] | 57.26 | 63.65 | 48.23 | 298.48 | 132.42 |
| Paid up Equity Share Capital (Face value per share Rs. 10) | 20.88 | 20.88 | 20.88 | 20.88 | 20.88 |
| Other equity (excluding revaluation reserves) as at balance sheet date | - | - | - | 1,586.21 | 1,333.67 |
| Earnings per share of Rs. 10 each (not annualised for the quarters): | | | | | |
| a) Basic (Rs.) : | 28.35 | 29.64 | 22.23 | 141.96 | 64.48 |
| b) Diluted (Rs.) : | 28.35 | 29.64 | 22.23 | 141.96 | 64.48 |

**Notes:**

**(1)** The above is an extract of the detailed format of audited financial results for the quarter and year ended December 31, 2021 filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, as amended. The full format of audited financial results for the quarter and year ended December 31, 2021 are available on the Company's Website, www.stovec.com and on the BSE website, www.bseindia.com.

**(2)** The figures for the quarter ended December 31, 2021 and December 31, 2020 are balancing figures between the audited figures in respect of full financial years upto December 31, 2021 and December 31, 2020 and the unaudited published year to date figures upto third quarter ended September 30, 2021 and September 30, 2020 respectively, being the date at the end of the third quarter of the financial year which are subject to limited reviews.

**For, Stovec Industries Limited**
Sd/-
Shailesh Wani
**Managing Director**
**(DIN: 06474766)**

**Place: Ahmedabad**
**Date: February 25, 2022**


**BOOK YOUR COPY**

Call **022 4027 5432**

SMS **reachbs** to **57575**

Email us at **order@bsmail.in**

Business Standard

Insight Out


# KAMARAJAR PORT LIMITED

CIN:U45203TN1999PLC043322
(A Company of Chennai Port Authority)
(Ministry of Ports, Shipping and Waterways- Government of India)
**Regd. Office:** 2nd Floor (North Wing) & 3rd Floor, Jawahar Building, 17, Rajaji Salai, Chennai 600 001
Tel: 044-25251666-70. Fax : 044-25251665, Website : www.kamarajarport.in

Azadi Ka Amrit Mahotsav

## NOTICE OF RECORD DATE

Notice is hereby given that pursuant to Section 91 of Companies Act, 2013 Company has fixed Thursday, 10th March 2022 as Record Date for payment of Interest and Friday, 25th March 2022 as Interest Payment Date for the following Tax Free Bonds:

| S.No. | ISIN NO. | Year of Issue | Series | Scrip Code |
|---|---|---|---|---|
| 1 | INE363O07020 | 2012-13 | Series 1 | 961762 |
| 2 | INE363O07046 | | Series 2 | 961763 |
| 3 | INE363O07053 | 2013-14 | Series 1A | 961843 |
| 4 | INE363O07061 | | Series 2A | 961845 |
| 5 | INE363O07079 | | Series 3A | 961847 |
| 6 | INE363O07087 | | Series 1B | 961849 |
| 7 | INE363O07095 | | Series 2B | 961851 |
| 8 | INE363O07103 | | Series 3B | 961853 |

In case of non-receipt of interest by 30th March 2022 & for updation of KYC and nomination details please contact our Registrar and Transfer Agent -Link Intime India Pvt Ltd, Unit: Kamarajar Port Limited C-101, 247 Park, LBS Marg, Vikhroli (West), Mumbai – 400083, Tel No. : 91-22-49186000 / 4918 6270. Email: bonds.helpdesk@linkintime.co.in.

For Kamarajar Port Limited
Sd/-
**M.Gunasekaran**
General Manager (Finance) & Compliance Officer

Place : Chennai
Date : 26.02.2022

navi mutual fund

# NAVI AMC LIMITED

**(FORMERLY KNOWN AS ESSEL FINANCE AMC LIMITED)**
**Registered Office:** Peerless Mansion, 1, Chowringhee Square, Kolkata-700069
**Tel:** 033 40185000; Fax: 033 40185010; **Toll free no.** 1800 103 8999,
**Website:** www.navimutualfund.com, **Email:** mf@navi.com
**CIN:** U65990WB2009PLC134537

**Notice cum Addendum No. 40 of 2021-22**

1. **Cessation of Director from the Board of NAVI AMC Limited**

   Notice is hereby given that Ms. Usha Narayanan, Director (DIN: 06939539 ) has ceased to be an Independent Director of Navi AMC Limited with effect from Wednesday, 23rd February, 2022.

   Accordingly, all reference to Ms. Usha Narayanan in the Statement of Additional Information (SAI) stands deleted. All other contents of SAI shall remain unchanged.

   This Notice cum addendum shall form an integral part of SAI as amended from time to time.

2. **Extension of New Fund Offer Period of Navi Nasdaq 100 Fund of Fund and Navi Nifty Midcap 150 Index Fund**

   Notice is hereby given that the closing dates of the New Fund Offer (NFO) of Navi Nasdaq 100 Fund of Fund, an open ended fund of fund investing in units of overseas ETF's and/or Index Fund based on NASDAQ 100 Index, and Navi Nifty Midcap 150 Index Fund, an open-ended equity scheme replicating / tracking Nifty Midcap 150 Index, has been extended. Accordingly, the NFO of the said schemes will now close for subscription as follows:

| Name of the Schemes | Existing Closure Dates | Revised Closure Dates |
|---|---|---|
| Navi Nasdaq 100 Fund of Fund | 14th March, 2022 | 17th March, 2022 |
| Navi Nifty Midcap 150 Index Fund | 2nd March, 2022 | 7th March, 2022 |

Investors are requested to note that, all other terms and conditions as mentioned in the Scheme Information Document ("SID") / Key Information Memorandum ("KIM") of the aforesaid schemes shall remain unchanged.

This Notice cum addendum forms an integral part of the SID and KIM of the aforesaid schemes read with the addenda issued from time to time.

3. **Postponement of launch of Navi Nifty IT Index Fund**

   Notice is hereby given that Navi AMC Limited has postponed the launch of Navi Nifty IT Index Fund, an open-ended equity scheme replicating/tracking Nifty IT Index (the Scheme) and thereby has withdrawn the New Fund Offer of the Scheme.

**For Navi AMC Limited**
**(Formerly Essel Finance AMC Limited)**
**(Investment Manager to Navi Mutual Fund)**
**(Formerly Essel Mutual Fund)**

**Place: Bengaluru** | **Sd/-**
**Date: 25 February 2022** | **Authorized Signatory**

***MUTUAL FUNDS INVESTMENTS ARE SUBJECT TO MARKET RISKS, READ ALL SCHEME RELATED DOCUMENTS CAREFULLY.***


**Weekend Business Standard**
**HYDERABAD EDITION**

Printed and Published by Gonapa Narayana on behalf of Business Standard Private Limited and printed at Eenadu Press, Plot No : A1/1, Block No : 3, Industrial Development Area, Uppal, 500 039, Ranga Reddy Dist.- Telangana and published at PTI Building, IIIrd Floor, A.C. Guards, Hyderabad-500 004

Editor : Shailesh Dobhal

RNI No. APENG/2013/54228

Readers should write their feedback at **feedback@bsmail.in**
Ph. 040-23375797 Fax :+91-40-23371863

For Subscription and Circulation enquiries please contact:
**Ms. Mansi Singh**
**Head-Customer Relations**
Business Standard Private Limited.
H/4 & I/3, Building H, Paragon Centre, Opp. Birla Centurion, P.B.Marg, Worli, Mumbai - 400013
**E-mail: subs_bs@bsmail.in**
"or **sms**, REACHBS TO 57575"



**DISCLAIMER** News reports and feature articles in Business Standard seek to present an unbiased picture of developments in the markets, the corporate world and the government. Actual developments can turn out to be different owing to circumstances beyond Business Standard's control and knowledge. Business Standard does not take any responsibility for investment or business decisions taken by readers on the basis of reports and articles published in the newspaper. Readers are expected to form their own judgement.
Business Standard does not associate itself with or stand by the contents of any of the advertisements accepted in good faith and published by it. Any claim related to the advertisements should be directed to the advertisers concerned.
Unless explicitly stated otherwise, all rights reserved by M/s Business Standard Pvt. Ltd. Any printing, publication, reproduction, transmission or redissemination of the contents, in any form or by any means, is prohibited without the prior written consent of M/s Business Standard Pvt. Ltd. Any such prohibited and unauthorised act by any person/legal entity shall invite civil and criminal liabilities.


**No Air Surcharge**

# AJANTA PHARMA LIMITED

**Corporate Identity Number (CIN):** L24230MH1979PLC022059
**Registered Office:** 'Ajanta House', 98 Govt Industrial Area, Charkop, Kandivli (West), Mumbai - 400 067, Maharashtra, India.
**Phone:**+91 22 6606 1000 | **Fax:** +91 22 6606 1200
**Email:** investorgrievance@ajantapharma.com | **Website:** www.ajantapharma.com;
**Contact Person & Compliance Officer:** Mr. Gaurang Shah, Company Secretary & Compliance Officer

**POST BUY-BACK PUBLIC ANNOUNCEMENT FOR THE ATTENTION OF THE EQUITY SHAREHOLDERS/BENEFICIAL OWNERS OF EQUITY SHARES OF AJANTA PHARMA LIMITED ("COMPANY")**

This post Buy-back Public Announcement ("**Post Buy-back Public Announcement**") is released in compliance with the provisions of Regulation 24(vi) of the Securities and Exchange Board of India (Buy-Back of Securities) Regulations, 2018, as amended ("**Buy-back Regulations**"). This Post Buy-back Public Announcement should be read in conjunction with the Public Announcement dated December 29, 2021 published on December 30, 2021 ("**Public Announcement**") and Letter of Offer dated January 19, 2022 ("**Letter of Offer**"). The terms used but not defined in this Post Buy-back Public Announcement shall have the same meaning as assigned to such terms in the Public Announcement and Letter of Offer.

**1. THE BUY-BACK**

1.1. Company had announced the Buy-back of upto 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) fully paid-up equity shares of ₹ 2/- (Rupee Two only) each ("**Equity Shares**"), representing 1.29% of the total number of Equity Shares of the Company, from the shareholders / beneficial owners of Equity Shares of the Company as on the record date i.e. Friday, January 14, 2022 ("**Record Date**"), on a proportionate basis, through the "**Tender Offer**" process at a price of ₹ 2,550/- (Rupees Two Thousand Five Hundred and Fifty Only) per Equity Share for an amount aggregating up to ₹ 285.60 crores (Rupees Two Hundred Eighty Five Crores and Sixty Lakhs only) excluding costs such as fees, brokerage, buy back tax, securities transaction tax, goods and services tax, stamp duty etc. ("**Transaction Costs**") (the "**Buy-back Size**"). The Buy-back size represents 9.89% and 9.55% of the total paid-up equity share capital and free reserves (including securities premium account) as per the audited standalone financial statements and audited consolidated financial statements of the Company for the year ended on March 31, 2021, respectively.

1.2. The Buy-back commenced on Thursday, February 03, 2022 and closed on Wednesday, February 16, 2022 (both days inclusive).

1.3. The Company adopted the tender offer process for the purpose of the Buy-back. The Buy-back was implemented using the "Mechanism for acquisition of shares through Stock Exchange" notified by the Securities and Exchange Board of India ("**SEBI**") vide circular CIR/CFD/POLICY/CELL/1/2015 dated April 13, 2015, circular CFD/ DCR2/CIR/P/2016/131 dated December 9, 2016, circular SEBI/HO/CFD/DCRIII/CIR/P/2021/615 dated August 13, 2021 as amended from time to time. For the purposes of the Buy-back, National Stock Exchange of India Limited was the designated stock exchange.

**2. DETAILS OF BUY-BACK**

2.1. The total number of Equity shares bought back by the Company in the Buy-back were 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) Equity Shares were bought back under the Buy-back, at a price of ₹ 2,550/- (Rupees Two Thousand Five Hundred Fifty only) per Equity Share.

2.2. The total amount utilized in the Buy-back of equity shares is ₹ 285.60 crores (Rupees Two Hundred Eighty Five Crores and Sixty Lakhs only), excluding Transaction Costs.

2.3. The Registrar to the Buy-back i.e. Link Intime India Private Limited ("**Registrar to the Buy-back**"), considered a total of 23,030 valid bids for 2,24,46,428 (Two Crores Twenty Four Lakhs Forty Six Thousand Four Hundred Twenty Eight) Equity Shares in response to the Buy-back, resulting in the tender of approximately 20.04 times the maximum number of Equity Shares proposed to be bought back. The details of the valid bids considered by the Registrar are as follows:

| Category | No. of Equity Shares reserved in the Buy-back | No. of Valid Bids | Total Equity Shares Validly Tendered | % Response |
|---|---|---|---|---|
| Reserved Category for Small Shareholders | 1,68,000 | 20,909 | 2,99,189 | 178.09 |
| General Category for all other Equity Shareholders | 9,52,000 | 2,121 | 2,21,47,239 | 2,326.39 |
| **Total** | **11,20,000** | **23,030** | **2,24,46,428** | **2,004.15** |

2.4. All valid bids were considered for the purpose of Acceptance in accordance with the Buy-back Regulations and the Letter of Offer. The communication of acceptance/rejection has been sent by the Registrar, via email, to the relevant Eligible Shareholders (who have their e-mail IDs registered with the Company) on Friday, February 25, 2022. In cases where email IDs were not registered with the Company or depositories, physical letters of acceptance / rejection are being dispatched to the Eligible Shareholders by the Registrar and the same has been completed on Friday, February 25, 2022.

2.5. The settlement of all valid bids was completed by NSE Clearing Limited ("**Clearing Corporation**") on Friday, February 25, 2022. The Clearing Corporation has made direct funds payout to Eligible Shareholders whose shares have been accepted under the Buy-back. If bank account details of any Eligible Shareholders were not available or if the funds transfer instructions were rejected by the Reserve Bank of India or relevant bank(s), due to any reason, then the amount payable to the Eligible Shareholders will be transferred to the concerned Seller Member for onward transfer to such Eligible Shareholders.

2.6. Equity Shares held in dematerialized form accepted under the Buy-back were transferred to the Company's demat account on Friday, February 25, 2022. The unaccepted dematerialized Equity Shares have been unblocked to respective demat account of Eligible Shareholder / custodians by the Clearing Corporation on Friday, February 25, 2022. No Equity Shares were tendered in physical form under the Buy-back.

2.7. The extinguishment of 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) Equity Shares is currently under process and shall be completed on or before Friday, March 04, 2022.

**3. CAPITAL STRUCTURE AND SHAREHOLDING PATTERN**

3.1. The Pre and Post Buy-back capital structure of the Company is as under:

| Sr. No. | Particulars | Amount (₹ in Crore) |
|---|---|---|
| A | **AUTHORISED SHARE CAPITAL** | |
| | 15,00,00,000 Equity Shares of ₹ 2/- each | 30.00 |
| B | **ISSUED CAPITAL PRE BUY-BACK** | |
| | 8,73,02,270 Equity Shares of ₹ 2/- each | 17.46 |
| C | **SUBSCRIBED AND PAID-UP CAPITAL PRE BUY-BACK** | |
| | 8,65,35,770 Equity Shares of ₹ 2/- each | 17.31 |
| | Add: 7,66,500 shares forfeited - amount originally paid up | 0.09 |
| D | **TOTAL PAID UP SHARE CAPITAL BEFORE THE BUY-BACK** | 17.40^ |
| E | **TOTAL PAID UP SHARE CAPITAL AFTER THE BUY-BACK*** | |
| | 8,54,15,770 Equity Shares of ₹ 2/- each | 17.17*^ |

**Subject to extinguishment of 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) Equity Shares accepted in the Buy-back.*
*^The amount includes ₹ 0.09 crores on account of forfeiture of equity shares.*

3.2. Details of Eligible Shareholders from whom Equity Shares exceeding 1% of the total Equity Shares bought back have been accepted under the Buy-back are as under:

| Sr. No. | Name of the Eligible Shareholder | Number of Equity Shares accepted under the Buy-back | Equity Shares accepted as a % of total Equity Shares bought back | Equity Shares accepted as a % of total post Buy-back equity capital of the Company# |
|---|---|---|---|---|
| 1. | Aayush M Agrawal, trustee Aayush Agrawal Trust | 1,61,618 | 14.43 | 0.19 |
| 2. | Ravi P Agrawal, trustee Ravi Agrawal Trust | 1,56,906 | 14.01 | 0.18 |
| 3. | Yogesh M Agrawal, trustee Yogesh Agrawal Trust | 1,53,084 | 13.67 | 0.18 |
| 4. | Rajesh M Agrawal, trustee Rajesh Agrawal Trust | 1,53,083 | 13.67 | 0.18 |
| 5. | Mirae Asset Midcap Fund | 58,571 | 5.23 | 0.07 |
| 6. | Ganga Exports being represented by Yogesh Agrawal, Rajesh Agrawal & Ravi Agrawal | 44,476 | 3.97 | 0.05 |
| 7. | UTI - CCF - Savings Plan | 37,114 | 3.31 | 0.04 |
| 8. | SBI Healthcare Opportunities Fund | 15,071 | 1.35 | 0.02 |
| 9. | Abu Dhabi Investment Authority – WAY | 12,327 | 1.10 | 0.01 |
| | **Total** | **7,92,250** | **70.74** | **0.93** |

*#Subject to extinguishment of 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) Equity Shares accepted in the Buy-back.*

3.3. The shareholding pattern of the Company, prior to the Buy-back (as on Record Date) and post the completion of the Buy-back, is as under:

| Category of Shareholder | Pre Buy-back# | | Post Buy-back* | |
|---|---|---|---|---|
| | Number of Equity Shares | % to existing Equity Share Capital | Number of Equity Shares | % to post Buy-back Equity Share Capital |
| Promoters and Promoter Group | 6,08,69,823 | 70.34 | 6,02,00,656 | 70.48 |
| Foreign Investors (including Non-Resident Indians FIIs and Foreign Mutual Funds) | 79,88,297 | 9.23 | 2,52,15,114 | 29.52 |
| Financial Institutions / Banks & Mutual Funds promoted by Banks / Institutions | 1,08,51,246 | 12.54 | | |
| Others (Public, Public Bodies Corporate, etc.) | 68,26,404 | 7.89 | | |
| **Total** | **8,65,35,770** | **100.00** | **8,54,15,770** | **100.00** |

*#as on the Record Date i.e., Friday, January 14, 2022.*
**Subject to extinguishment of 11,20,000 (Eleven Lakhs Twenty Thousand) Equity Shares accepted in the Buy-back.*

**4. MANAGER TO THE BUY-BACK**

VIVRO

**VIVRO FINANCIAL SERVICES PRIVATE LIMITED**
607, 608 Marathon Icon, Opp. Peninsula Corporate Park, Veer Santaji Lane, Off. Ganpatrao Kadam Marg, Lower Parel, Mumbai – 400 013, Maharashtra, India. | **Tel.:**+91 22 6666 8040
**Email:** investors@vivro.net | **Website:** www.vivro.net
**Contact person(s):** Mr. Anshul Nenawati / Mr. Jay Shah
**SEBI Registration No:** INM000010122 | **Validity:** Permanent
**CIN:** U67120GJ1996PTC029182

**5. DIRECTOR'S RESPONSIBILITY**

As per Regulation 24(i)(a) of the Buy-back Regulations, the Board of Directors of the Company accepts full responsibility for the information contained in this Post Buy-back Public Announcement and confirms that such document contains true, factual and material information and does not contain any misleading information.This Post Buy-back Public Announcement is issued under the authority of the Board and in terms of the resolution passed by the Buyback Committee on February 25, 2022.

**For and on behalf of the Board of Directors of Ajanta Pharma Limited**

| Sd/- | Sd/- | Sd/- |
|---|---|---|
| **Yogesh Agrawal** | **Rajesh Agrawal** | **Gaurang Shah** |
| Managing Director | Joint Managing Director | Company Secretary & Compliance Officer |
| (**DIN:** 00073673) | (**DIN:** 00302467) | (**Membership Number:** F6696) |

**Place:** Mumbai, Maharashtra
**Date:** February 25, 2022

Raka

# RAIN INDUSTRIES LIMITED

**CIN: L26942TG1974PLC001693**
**Regd. Office : "Rain Center", 34, Srinagar Colony, Hyderabad-500 073, Telangana State, India.**
**Ph.No.: 040-40401234; Fax: 040-40401214; Email: secretarial@rain-industries.com; www.rain-industries.com**

**Statement of Standalone and Consolidated Audited Financial Results (Extract) for the Quarter and Year ended December 31, 2021**

**(Rupees in Millions except per share data)**

| Particulars | Consolidated | | | | |
|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Current Year ended | Previous Year ended |
| | Dec.31, 2021 | Sept. 30, 2021 | Dec. 31, 2020 | Dec.31, 2021 | Dec.31, 2020 |
| | Audited See Note 3 below | Un-Audited | Audited See Note 3 below | Audited | Audited |
| Revenue from operations | 40,260.54 | 38,490.05 | 26,402.31 | 145,267.82 | 104,646.93 |
| Net Profit/(loss) for the period/year (Attributable to Owners of the Company) | (969.59) | 2,355.64 | 3,069.48 | 5,801.58 | 5,581.67 |
| Total comprehensive income/(loss) for the period/year [Comprising net profit/(loss) and other comprehensive income/(loss) net of tax] (Attributable to Owners of the Company) | (549.23) | 1,712.34 | 3,174.79 | 6,093.52 | 6,616.40 |
| Paid-up equity share capital (Face value of INR 2/- per share) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet) | | | | 60,419.44 | 54,662.27 |
| Earnings/(Loss) Per Share - Basic and Diluted (of INR 2/- each) | (2.88) | 7.00 | 9.13 | 17.25 | 16.60 |

**(Rupees in Millions except per share data)**

| Particulars | Standalone | | | | |
|---|---|---|---|---|---|
| | Quarter ended | | | Current Year ended | Previous Year ended |
| | Dec.31, 2021 | Sept. 30,2021 | Dec. 31, 2020 | Dec.31, 2021 | Dec.31, 2020 |
| | Audited See Note 3 below | Un-Audited | Audited See Note 3 below | Audited | Audited |
| Revenue from operations | 233.12 | 86.50 | 146.67 | 535.47 | 476.25 |
| Net Profit for the period/year | 322.76 | 1.59 | 290.88 | 311.64 | 273.02 |
| Total comprehensive income for the period/year (Comprising net profit and other comprehensive income, net of tax) | 324.56 | 1.59 | 292.56 | 313.44 | 274.70 |
| Paid-up equity share capital (Face value of INR 2/- per share) | 672.69 | 672.69 | 672.69 | 672.69 | 672.69 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet) | | | | 8,419.49 | 8,442.40 |
| Earnings Per Share - Basic and Diluted (of INR 2/- each) | 0.96 | 0.00 | 0.86 | 0.93 | 0.81 |

Notes:

1 The above is an extract of the detailed format of Quarterly Audited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The details of Standalone and Consolidated Audited Financial Results of the Company are available on the Company's website www.rain-industries.com, on the BSE Limited's website www.bseindia.com and on the National Stock Exchange of India Limited's website www.nseindia.com.

2 The Standalone and Consolidated Audited Financial Results were reviewed by the Audit Committee on February 24, 2022 and approved by the Board of Directors at their meeting held on February 25, 2022.

3 Figures for the quarter ended December 31 are the balancing figures between the audited figures in respect of the full financial year ended December 31 and the unaudited figures for the nine months ended September 30.

**For and on behalf of the Board of Directors**
**Rain Industries Limited**

**N. Radha Krishna Reddy**
**Managing Director**
**DIN: 00021052**

Place : Hyderabad
Date : February 25, 2022